క్లుప్తంగా

పప్పుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ, మార్క్‌ఫెడ్ అధికారులు

బెళుగుప్ప: స్థానిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఏఓ పృథ్వీసాగర్ మాట్లాడుతూ బెళుగుప్ప, ఆవులన్న సొసైటీల ద్వారా రైతులు పండించిన పప్పుశనగను మద్దతు ధర క్వింటాల్ రూ5,335కు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. పప్పుశనగ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బెళుగుప్ప సొసైటీ సీఈఓ పాండు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుల పరిసరాలు శుభ్రం

ఉరవకొండ: ఈనెలాఖరులో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న దృష్ట్యా పట్టణంలోని ఉన్న మసీదుల పరిసరాలను శుభ్రం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మేజర్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సర్పంచ్ లలితమ్మ, వార్డు సభ్యుడు శర్మాస్, కో–ఆప్షన్ సభ్యుడు పామిడి సలీం సహకారంతో మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేసుకోవడానికి అనువుగా శుభ్రం చేశారు. ఏపుగా పెరిగిన ముళ్ల కంపలను పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్వర్, తాజు, ఇంతియాజ్, షాకీర్ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె జయప్రదం చేయాలి

రాయదుర్గంటౌన్: డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో చేపడుతున్న తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ సహాయ కార్యదర్శి కిష్టప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసు వద్ద సమ్మె బ్యానర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మనందరెడ్డి, బాబునాయక్, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, అనిల్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాల తనిఖీ



రైతులకు దాణా అందిస్తున్న ఉపసంచాలకుడు, మండల పశువైద్యాధికారి

బెళుగుప్ప: స్థానిక పశు వైద్యశాలను ఆశాఖ ఉపసంచాలకుడు జి.వెంకటేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి పశువులకు ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయో మండల పశువైద్యాధికారి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెళుగుప్ప తండాలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుతున్న సేవలు గురించి పాడి రైతులకు వివరించారు. ఎండా కాలంలో పశుగ్రాస తీవ్రతను అధికమించడానికి ప్రస్తుతం సంపూర్ణమేత కిలో రూ 6.50 కే ప్రభుత్వం అందిస్తోందన్నారు. బోరు వసతి కలిగిన వారు జొన్నలను తీసుకుని పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చన్నారు. నియోజకవర్గంలోని పశువులు, గొర్రెలకు పేడ, రక్త పరీక్షలు చేస్తున్నామన్నారు. రైతులు ప్రభుత్వ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్‌ఎంయూ కార్యవర్గం ఎంపిక

ఉరవకొండ: స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో ఎన్‌ఎంయూ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు. ఎన్‌ఎంయూ కార్యదర్శిగా డ్రైవర్ నారాయణస్వామి, డిపో అధ్యక్షుడిగా కండక్టర్ ఎర్రిస్వామిని నియమించారు. ఈసందర్భంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శిలను ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీదయాళ్, ఎన్‌ఎంయూ అనంతపురం రీజనల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ పరిచయం చేయించారు. అనంతరం డీఎంను సత్కరించారు.

వివాహిత అదృశ్యం



అనసూయబాయి

గుమ్మఘట్ట: మండలంలోని దేవరెడ్డిపల్లికి చెందిన వివాహిత అనసూయబాయి(29) ఈ నెల 8 నుంచి అదృశ్యమైనట్లు సోదరుడు స్వామినాయక్ ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ సునీత తెలిపారు. ఆవులదట్ల గ్రామానికి చెందిన లక్ష్మన్ననాయక్‌తో అనసూయబాయికి ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. 20 రోజుల క్రితం భర్తతో మనస్పర్థలు రావడంతో ఆమె పుట్టింటికి వచ్చింది. 8వతేదీ అనసూయబాయి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో.. కుటుంబసభ్యులు చుట్టుపక్కల ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. ఆమె సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆమె ఎవరికైనా కనిపిస్తే 8688403112 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు

- పోలింగ్‌కు రెండు రోజులే గడువు
- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ
- ఓటర్లలో స్పందన కరువై డీలాపడ్డ టీడీపీ

క్లస్టర్‌లో వివరాలు ఇలా..

నియోజకవర్గం	పట్టభద్రుల ఓట్లు	ఉపాధ్యాయ ఓట్లు
రాయదుర్గం	6,137	345
కళ్యాణదుర్గం	6,326	380
ఉరవకొండ	5,377	287





బ్రహ్మసముద్రంలో పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి , కూడేరులో ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్, ఎస్‌ఐ

రాయదుర్గం: శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలకు పోలింగ్ మరికొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండడంతో ప్రచారానికి రాజకీయ పార్టీలు పదునెక్కించాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోగా, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మాత్రం డీలాపడినట్టు కనిపిస్తోంది. ఆ పార్టీకి ఓటర్లలో పెద్దగా స్పందన లేక పోవడం, అంతర్గత విభేదాల కారణంగా దిగువ స్థాయి నేతలు కలిసి రాకపోవడం, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం లాంటి కారణాలు వెరసి ప్రచారంలో వెనుకబడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు టీడీపీ నాయకులు ప్రలోభాలకు తెర లేపారని తెలుస్తోంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులకు గుట్టుగా తాయిలాలు ప్రకటిస్తున్నారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

12 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు..

రాయదుర్గం నియోజకవర్గంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 12 పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ సౌకర్యాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 13న పోలింగ్, 16న కౌటింగ్‌కు సంబంధించిన ఏజెంట్లను కూడా ఇరు పార్టీలు సిద్ధం చేసుకున్నాయి.

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

కూడేరు: ఈ నెల13న జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కూడేరులోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ మధుసూదన్, ఎస్‌ఐ సత్యనారాయణ, పీఆర్ ఏఈ శ్రీనివాసులు పరిశీలించారు. బ్యారికేడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి సౌకర్యం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఓటర్లకు నీడ వసతి ఉండేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఓటర్లు కాకుండా ఇతరులు పోలింగ్ పరిసరాల్లోకి రాకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతామని ఎస్‌ఐ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, వీఆర్వోలు లక్ష్మన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కళ్యాణదుర్గం: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని శెట్టూరు, బ్రహ్మసముద్రం, గుమ్మఘట్ట మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను కళ్యాణదుర్గం డివిజినల్ అధికారి నిశాంత్‌రెడ్డి తనిఖీ చేశారు. బూత్ స్థాయి నుంచి ప్రణాళికాబద్ధంగా పోలింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లోని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సుల ఏర్పాటు, పోలింగ్ ఏజెంట్ల ప్రాంతం, బ్యాలెట్ పేపర్ నిర్వహణకు అనుగుణంగా బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కోసం మార్చి 13న ప్రభుత్వం సెలవు ప్రకటించిందని, ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

శుభకార్యం

ఉరవకొండ రూరల్: మండలంలోని రాయంపల్లిలో ఆర్థిరెడ్డి వెంకట్రామిరెడ్డి కుమారుడు సురేంద్రరెడ్డి, సింధూ వివాహం శుక్రవారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆమిద్యాల పీఏసీఎస్ చైర్మన్ తేజోనాథ్, నాయకులు భరత్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి, సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విన్నర్ 'చాబాల'

విడపనకల్లు: విడపనకల్లు ప్రీమియర్ లీగ్–2023 క్రికెట్ టోర్నమెంట్‌లో వజ్రకరూరు మండలం చాబాల జట్టు విన్నర్‌గా, ఉరవకొండ మండలం ఆమిద్యాల జట్టు రన్నర్‌గా నిలిచాయి. మండల కేంద్రంలో నెల రోజులుగా టోర్నీ జరుగుతోంది. శుక్రవారం నిర్వహించిన ఫైనల్‌లో ఆమిద్యాల జట్టుపై చాబాల జట్టు విజయం సాధించింది. ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు దేశాయ్ సిద్దార్థ విన్నర్ జట్టుకు రూ.25 వేలు, రన్నర్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీలు అందజేశారు.కార్యక్రమంలో కణేకల్లు చెన్నబసి, త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

గుమ్మఘట్ట: పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్యుడు నవీన్‌కుమార్ సూచించారు. మండలంలోని పూలకుంట గ్రామంలో శుక్రవారం 426 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. శనివారం గొనిగుంట గ్రామంలో టీకాలు వేస్తామన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించండి



విద్యార్థినితో పదాలు చదివిస్తున్న డిప్యూటీ డీఈఓ శంకర్‌ప్రసాద్

ఉరవకొండ: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని గుత్తి డిప్యూటీ డీఈఓ శంకర్‌ప్రసాద్ సూచించారు. అనంతపురం–బళ్లారి జాతీయ రహదారి సమీపంలో ఉన్న శివరామిరెడ్డి కాలనీలో రేకుల షెడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారుల అధ్వర్యంలో అద్దె భవనంలోకి మార్చారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి కృషి ఫలితంగా శివరామిరెడ్డి కాలనీకి ప్రభుత్వం పాఠశాలను ఏడాది క్రితం మంజూరు చేసింది. శుక్రవారం శివరామరెడ్డి కాలనీలో రేకుల షెడ్డులో కొనసాగుతున్న పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఎంఈఓ ఈశ్వరప్పతో కలసి డిప్యూటీ డీఈఓ పరిశీలించారు. డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేనకు పాఠశాలను అన్నీ వసతులు ఉన్న అద్దె భవనంలోకి మార్పు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలను అద్దెభవనంలో తరలించడానికి కృషి చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జునను డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ అభినందించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు ఆయనను సత్కరించారు.

మహమ్మద్ ప్రవక్త మార్గంలో నడవాలి



ఇజ్తేమాను సందర్శించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఇజ్తేమాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: ప్రవక్త మార్గంలో నడిచి జీవితాన్ని సార్థకం చేసుకోగలిగినప్పుడే, స్వర్గ ప్రాప్తి లభిస్తుందని ఇస్లాం ధార్మిక గురువులు పేర్కొన్నారు. తబ్లిక్ జమాత్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు వద్ద ఉన్న నేషనల్ ఫంక్షన్ హాల్ పక్కన ప్రారంభమైన ధార్మిక సమ్మేళనం(ఇజ్తేమా)లో భాగంగా చివరి రోజు శుక్రవారం రాయదుర్గం డివిజన్ పరిధితోపాటు కర్ణాటకలోని హొస్పేట్, బళ్లారి, కొప్పల్ తదితర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ముస్లింలు హాజరై సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఢిల్లీ, బెంగళూరు నుంచి హాజరైన మౌలానాలు ముఫ్తి జైద్ సాబ్, మౌలానా రషీద్ సాబ్, ముఫ్తి మక్సుదాలమ్‌సాబ్, హఫీజ్ మంజూర్‌సాబ్, ముఫ్తి అబ్దుల్ వహాబ్‌సాబ్ ఆధ్యాత్మిక బోధనలు చేశారు. మత సామరస్యం, సౌభ్రాత్వానికి ఇస్లాం పెద్దపీట వేస్తోందన్నారు. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సదస్సును ప్రభుత్వ విప్ కాపుతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, కౌన్సిలర్లు ఫకృద్దీన్, షబ్బీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు నిజాముద్దీన్, ఎస్‌ఎంజీ ఘని, బషీర్ తదితరులు హాజరయ్యారు. నిర్వాహకులు విప్‌ను శాలువతో సత్కరించి ఇజ్తేమా నిర్వహణకు సహకారం అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మువల్లి బాషాసాబ్, ఇస్మాయిల్, హఫీజ్ ముస్తాక్, హబీబ్, జాకీర్, దాదు, మున్నా, రహంతుల్లా, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కుందుర్పి: మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆర్‌డీటీ సిబ్బంది, గ్రామ సచివాలయ మహిళా అధికారులు అన్నారు. శుక్రవారం మండలంలోని మలయనూరు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో వైద్యాధికారిణి అనూష, ఆర్డీటీ సీఓ రేణుక, మహిళా పోలీసులు శాంతి, నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్త, ఆర్డీటీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు ఆపకపోతే తిరుగుబాటు

వజ్రకరూరు: ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు ఆపకపోతే తిరుగుబాటు చేస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి హెచ్చరించారు. మండలంలోని కొనకొండ్ల గ్రామానికి చెందిన గుడిసె నెట్టికల్లుపై జరిగిన దాడిని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు ఖండిస్తూ శుక్రవారం బాధిత కుటుంబాన్ని వరామర్శించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీలతో కలిసి గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు, దళిత హక్కుల సంఘం నాయకుడు బండారు సురేష్, జేఏసీ నాయకులు రేకులకుంట రామాంజనేయులు, రామక్రిష్ణ, గణేష్‌నాయక్, అశోక్, లక్ష్మీనారాయణ, కిశోర్, క్రిష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

విడపనకల్లు: మండలంలోని పాలికి గ్రామంలో ఎల్లమ్మ అమ్మవారి విగ్రహాన్ని గ్రామస్తుల అధ్వర్యంలో శుక్రవారం పునఃప్రతిష్ఠించారు. అంతకుముందు వేదపండితుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ విగ్రహాన్ని మేళతాళాల నడుమ ఊరేగించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, నాయకులు భీంరెడ్డి, గాజుల చిన్న వెంకటేశులు, దేవేంద్ర, మాధవరెడ్డి, వరదారెడ్డి, శ్రీనివాసులు హాజరై అమ్మవారికి పూజలు చేశారు.

గడ్డివాము దగ్ధం

కళ్యాణదుర్గం: మండలంలోని మల్లాపురం గ్రామంలో శుక్రవారం రైతు కె శ్రీకాంత్‌కు చెందిన గడ్డివాము అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక అధికారి శ్రీనివాసులు, సిబ్బంది సాదిక్ వలి, ఆనంద్, వన్నూర్ బాషా తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి మంటలు అదుపుచేశారు. రూ.40 వేలు నష్టం వాల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

నేత్రపర్వంగా తిప్పేరుద్ర రథోత్సవం



బ్రహ్మసముద్రం: భక్తుల నడుమ రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం/రాయదుర్గం/: మండలంలోని ఎరడికెరలో గురుతిప్పేరుద్ర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు మడుగు తేరులో స్వామిని ఊరేగించారు. మధ్యాహ్నం స్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ప్రతిష్ఠించి, రథోత్సవం ముందుకు సాగింది. స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల దుకాణాలు వెలిశాయి. అలాగే కర్ణాటక రాష్ట్రం చెళ్లకెర తాలూక నాయకనహట్టిలో తిప్పేస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర– కర్నాటక రాష్ట్రాల్లోని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ నాయకులు రథం లాగి మొక్కుతీర్చుకున్నారు.



రాయదుర్గం: నాయకనహట్టి రథోత్సవంలో పాల్గొన్న విప్ కాపు దంపతులు

నులిపురుగుల నివారణకు కృషిచేయాలి

రాయదుర్గం రూరల్: నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ కొండయ్య సూచించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం నులిపురుగుల నివారణ కోసం ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీపై ఏఎన్‌ఎం, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. 14వ తేదీ చేపట్టే ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీపై ఆవులదట్ల పీహెచ్‌సీ వైద్యుడు మాధవ్ కుమార్ పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారిణి నాగమణి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు , అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో నులిపురుగుల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు రమేష్, ఎంఈఓ నాగమణి , సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు రవికుమార్, సుశీలమ్మ, ఆది బయమ్మ, జయమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి







బెళుగుప్ప, కంబదూరు, కణేకల్లులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ/కూడేరు/బెళుగుప్ప/వజ్రకరూరు/విడపనకల్లు/కంబదూరు/శెట్టూరు/కుందుర్పి/ బొమ్మనహాళ్/గుమ్మఘట్ట/కణేకల్లు: రాయదుర్గం, కళ్యాణదుర్గం ఉరవకొండ నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్‌సీపీ బలపరుస్తున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఉరవకొండ పట్టణంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, వాణివిద్యాసంస్థల అధినేత రఘురాములు ప్రచారం చేపట్టారు.

- కూడేరు మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ నారాయణరెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, వడ్డే గంగాధర్, బైరెడ్డి రామచంద్రారెడ్డి, గంగాధర్, భాస్కర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, శంకరయ్యతో పాటు పలవురు నాయకులు పాల్గొన్నారు.
- బెళుగుప్ప మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, వెంకటరెడ్డి, రమేష్, కరుణాకర్, శీర్పి గోపాల్, బాబు, మచ్చన్న, తిమ్మారెడ్డి, పురుషోత్తం, విరుపాల్లి, రమేణేపల్లి సర్పంచ్‌లు ఉమాపతి, రమేష్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన వెన్నపూస రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని వారు కోరారు.
- విడపనకల్లు మండలంలో నిర్వహించిన ప్రచారంలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, విడపనకల్లు సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు, సర్పంచులు బీవిలారాణి, జయసింహ, ఎంపీటీసీ శివ, నాయకులు దాసరి వెంకటేశులు, పి.నాగరాజు, రాజశేఖర్, షణ్ముఖగౌడు, 'డిష్ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మం డలంలో నిర్వహించిన ప్రచారంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, సర్పంచులు మోనాలిసా, సురేంద్ర, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, సచివాలయ కన్వీనర్లు రాకెట్లబాబు, వాల్మీకి గోవిందు, లింగరాజు, పట్టారాజు, మాజీ సర్పంచు గోవిందు, నాయకులు కిరణ్‌కుమార్, పరమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.
- కంబదూరు మండలంలో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయాల కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ బీమేష్, సర్పంచ్‌లు పద్మవతమ్మ, చంద్రశేఖర్, రాజగోపాల్, అమర్, చెన్నయ్య, ఎంపీటీసీ మీసేవ కుమార్, సోమశేఖర్, మల్లేష్, కన్వీనర్ బాగేపల్లి చంద్ర, రామస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
- శెట్టూరు మండలంలో నిర్వహించిన ప్రచారలంఓ సచివాలయ కన్వీనర్ పెరుగు తిమ్మరాజు, మండల మాజీ కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాంభీమప్ప, నాయకులు సోమశేఖర్, రామకృష్ణ, బొమ్మణ్ణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- కుందుర్పి మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీపీ కమలమ్మ, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము, సర్పంచ్ ప్రభాకర్, జెడ్పీ మాజీ సభ్యుడు రాధాస్వామి తదితరులు పాల్గొన్నారు.
- బొమ్మనహాళ్ మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు కోటేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వన్నూరుస్వామి, రవి, ముక్కన్న, డాక్టర్ బసప్ప తదితరులు పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్‌రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, గోనబావి సర్పంచ్ రాజేష్, ఎంపీటీసీ సభ్యుడు గోవిందప్ప, కలుగోడు సర్పంచ్ కవిత, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపీటీసీ పద్మ, పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.
- కణేకల్లు మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడే పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, మద్రేగౌడ్, హంపన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని పరిశీలించిన విప్ కాపు

- సమగ్ర విచారణకు ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

రాయదుర్గం: రాయదుర్గం ఏరియా 'ఆస్పత్రి లో కోల్డ్ వార్' అనే శీర్షికతో కథనం శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, డీసీహెచ్‌ఎస్ ఎం.క్రిష్ణవేణి స్పందించారు. సమగ్ర విచారణకు ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవిని ఆదేశించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునారావృత్తమైతే శాఖ పరమైన చర్యలు చేపడతామని హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి 10 గంటలకు విప్ కాపు రామచంద్రారెడ్డి ఒక్కరే వెళ్లి ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది, బోర్డుల్లో పేర్లను పరిశీలించారు. అనంతరం రోగులను పలకరించి వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు తగిన సౌకర్యాలు కల్పించాలని వైద్యులకు సూచించారు. సిబ్బంది మధ్య కోల్డ్‌వార్ పెట్టుకుని వైద్య సేవలను గాలికి వదిలేస్తే కఠిన చర్యలు తప్పవని విప్ హెచ్చరించారు. ఇక పై తరచూ ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అందరూ సమన్వయంతో రాజీమార్గంతో పేదలకు సేవలు చేయాలని ఆదేశించారు. లేకుంటే చర్యలు తప్పవన్నారు.